SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 342 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శనివారం 14-02-2026

## గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా చేసింది



- ❈తిరుపతి లడ్డూ నెయ్యి: చంద్రబాబుపై భూమన ఆరోపణలు
- ❈తిరుపతి లడ్డూ నెయ్యి సరఫరాపై సీఎం చంద్రబాబును ప్రశ్నించిన భూమన
- ❈ఇప్పుడు అదే సంస్థ రూ. 658కి సరఫరా చేయడంపై తీవ్ర ఆరోపణలు
- ❈ధరల వ్యత్యాసం, నాణ్యతపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్

తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యి ధర, నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు.గతంలో 2014-19 మధ్య మిగతా 2లో

## అల్లు అర్జున్ సిగ్గుపడేలా అంబటి రాంబాబు సైగలు ఉన్నాయి



- ⌘నిన్న పుష్ప స్టైల్లో సైగలు చేసిన అంబటి రాంబాబు
- ⌘అంబటి కులం కార్డు బయటకు తీశారని అనురాధ మండిపాటు
- ⌘బీసీలను, ఆర్యవైశ్యులను దోచుకున్నారని ఆరోపణ
- ⌘తమ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచే విధంగా ఆయన రప్పా రప్పా పోజులు ఇచ్చారు.

నిన్న గుంటూరు కోర్టుకు తరలిస్తున్న సమయంలో పుష్ప సినిమా స్టైల్లో మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తగ్గేదే లే అంటూ సైగలు చేసిన సంగతి తెలిసిందే. తమ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచే విధంగా ఆయన రప్పా రప్పాఃపోజులు ఇచ్చారు. మిగతా 2లో

## 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే

# తక్కువగా ఉన్నాయి

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామన్న మంత్రి

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయన్న మంత్రి

శాసనమండలిలో వైసీపీని నిలదీసిన నిలదీసిన మంత్రి నారా లోకేశ్

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేశ్ అన్నారు.

వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే వీటిపై చర్చించేందుకు రావాలని, తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని హితవు పలికారు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.

విపక్ష నేత బొత్స సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాం**

**వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారింది: నారా లోకేశ్**

**ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు**

**వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాయి**

**నాడు-నేడుపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ బిల్లులు ఎందుకు చెల్లించలేదు**

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే వీటిపై చర్చించేందుకు రావాలని, తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని హితవు పలికారు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారిందని మిగతా 2లో



## అందుకే ఏకైక ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు

**తారిఖ్ రెహ్మాన్‌కు మోదీ అభినందనలు**

మాకు ఏం సంబంధం: వైఎస్ జగన్

ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి: వైఎస్ జగన్

మండలిలో సంఖ్యా బలం ఉంది కాబట్టి ప్రజా సమస్యలపై గట్టిగా గొంతెత్తాలి

ఎమ్మెల్సీలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ దిశా నిర్దేశం

తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టారు

వైఎస్సార్‌సీపీపై నిరంతరం బురదజల్లుతూ దుష్ప్రచారం చేస్తున్నారు



శాసనసభలో ప్రజల తరఫున మన గొంతు వినిపించకూడదని ప్రభుత్వం కుట్ర చేస్తోందని, అందుకే ఏకైక ప్రతిపక్ష పార్టీ అయినప్పటికీ ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కౌన్సిల్ (శాసన మండలి)లో మనకు మంచి సంఖ్యా బలం ఉందని, మిగతా 2లో

## ప్రత్యేక హోదా అడిగే సత్తా జగన్‌కు లేదు



ప్రధాని మోదీ చేతిలో సీఎం జగన్ కీలుబొమ్మగా మారారన్న షర్మిల

ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా నెల్లూరు జిల్లాలో పర్యటన

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తోందని ఆరోపణ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రధాని నరేంద్ర మోదీ చేతిలో కీలుబొమ్మలా మారారని, బీజేపీని ఎదిరించే సత్తా ఆయనలో మిగతా 2లో

## జగన్ హయాంలో మద్యనిషేధం

# పేరుతో రేట్లు పెంచారు

**కల్తీ మద్యం స్కాంపై సిట్ విచారణ**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి.

కల్తీ మద్యంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు.

కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి.



ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. కల్తీ మద్యంపై మిగతా 2లో


## ఇమ్రాన్‌ఖాన్ 85 శాతం కంటి చూపు కోల్పోయారు..!



ప్రస్తుతం ఆడియాలో జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి.

ప్రస్తుతం ఆడియాలో జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమవుతువుతున్న మిగతా 2లో

## భారత్‌తో ఒప్పందం చరిత్రాత్మకం: ట్రంప్



తాము భారతదేశంతో కుదుర్చుకున్న నూతన వాణిజ్య ఒప్పందం చరిత్రాత్మకమైనదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు.

వాషింగ్టన్: తాము భారతదేశంతో కుదుర్చుకున్న నూతన మిగతా 2లో

## భవిష్యత్ నేత కిమ్ జు యే



త్వరలో అధికారికంగా ప్రకటించనున్న కిమ్ జొంగ్ ఉన్

ఇప్పటికే వేదికను సిద్ధం చేసిన ఉత్తర కొరియా నేత

దక్షిణ కొరియా నిఘా వర్గాల తాజా అంచనా

సియోల్: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జొంగ్ ఉన్(42) తమ కుటుంబ పాలనను మిగతా 2లో

## జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలంటే ఇష్టం



- ❖జగన్ ఒక 'మర్చంట్ ఆఫ్ డెత్'... సోమిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు
- ❖వైసీపీ అధినేత జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటూ అభివర్ణించిన సోమిరెడ్డి
- ❖ర్యాలీల్లో చనిపోయిన కార్యకర్తలను కూడా పరామర్శించరని విమర్శ
- ❖తల్లిదండ్రులను దూషించే వారిని శిక్షించేలా ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ మిగతా 2లో

## పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో

# అపచారాలు జరగవు

రూ.10 కోట్లతో నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్

రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటనపాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు.

రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు

శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు.

సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.

**తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం**

**గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక తప్పులు జరిగాయి**

**ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది**



పాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మిగతా 2లో

## అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా?



- ▶▶శాసనమండలిలో అంబటి అంశంపై మాట్లాడిన బొత్స
- ▶▶అంబటిపై దాడి చేయడం వల్లే ఆయన ఘాటుగా స్పందించారని వ్యాఖ్య
- ▶▶అంబటిని వేధించిన వారంతా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

ఏపీ రాజకీయాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్ వ్యవహారం వేడి పుట్టిస్తోంది. ఈ అంశంపై మిగతా 2లో

సీమకిరణం
నంద్యాల
కర్నూలు
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## ఇమ్రాన్‌ఖాన్ 85 శాతం కంటి చూపు కోల్పోయారు..!

ఇమ్రాన్‌ఖాన్ యొక్క కంటి చూపు సన్నగిల్లుతున్నట్లు కోర్టు నియమించిన న్యాయవాది సమర్పించిన నివేదికలో స్పష్టం చేశారు. ఇమ్రాన్ ఖాన్ తన కుడి కంటిలో 85% చూపు కోల్పోయి, ప్రస్తుతం కేవలం 15% మాత్రమే మిగిలి ఉందని వైద్య నివేదికలు వెల్లడించిన విషయాన్ని సదరు లాయర్ పేర్కొన్నారు. ఇమ్రాన్ పట్ల ఉద్దేశపూర్వకంగా అత్యంత అమానుషంగా అడియాలా జైలు అధికారులు వ్యవహరిస్తున్న తీరుతోనే కంటి చూపు సన్నగిల్లినట్లు ఆరోపిస్తున్నారు ఆయన సన్నిహితులు. గతేడాది అక్టోబర్ వరకు ఆయనకు సాధారణ చూపు ఉన్నప్పటికీ, తరువాత రక్త గడ్డకట్టడం (ఎశ్రీశీసీ ఎశ్రీశీ) వల్ల తీవ్రమైన నష్టం జరిగినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది.కొన్ని నివేదికలు ఆయనకు సరైన వైద్య సేవలు అందించకపోవడం వల్లే ఈ సమస్య మరింత తీవ్రమైందని పేర్కొంటున్నాయి.ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితి పాకిస్తాన్‌లో రాజకీయంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆయన చూపు కోల్పోవడం వైద్యపరమైన సమస్య మాత్రమే కాకుండా, జైలు పరిస్థితులు మరియు ప్రభుత్వ వైఖరిపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## భారత్‌తో ఒప్పందం చరిత్రాత్మకం: ట్రంప్

వాణిజ్య ఒప్పందం చరిత్రాత్మకమైనదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం కారణంగా అమెరికా నుంచి బొగ్గు ఎగుమతులు భారీగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ప్రస్తుతం ప్రపంచంలోనే నంబర్ వన్ ఇంధన ఉత్పత్తిదారుగా ఎదిగిందన్నారు. జపాన్, కొరియా తదితర దేశాలతో పాటు భారత్‌తో కుదిరిన ఈ తాజా ఒప్పందాలు అమెరికా ఇంధన ఎగుమతులను మరింత విస్తృతం చేస్తాయని ట్రంప్ అన్నారు. తమ దేశ బొగ్గు ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యత కలిగినదని ట్రంప్ పేర్కొన్నారు.గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమైన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు దాదాపు ఏడాది కాలం పాటు సాగి, చివరకు ఒక కొలిక్కి వచ్చాయి. గత వారంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణలో ఈ తాత్కాలిక ఒప్పందానికి సంబంధించిన విధివిధానాలు ఖరారయ్యాయి. 2025 ఆగస్టులో రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు చేస్తున్నారనే నెపంతో అమెరికా.. భారత్‌పై 50 శాతం సుంకాలను విధించడంతో చర్చలు స్తంభించాయి. అయితే, తాజా దౌత్యపరమైన ముందడుగుతో ఇరు దేశాల మధ్య సత్సంబంధాలను చక్కదిద్దింది.ఈ నూతన ఒప్పందం ప్రకారం భారతీయ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాలు భారీగా తగ్గనున్నాయి.

## భవిష్యత్ నేత కిమ్ జు యే

నాలుగో తరంలోనూ కొనసాగించేందుకు ప్రయత్నాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా దేశ భావి నేతగా 13 ఏళ్ల కుమార్తె కిమ్ జుయేను త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని సోదర దేశం దక్షిణ కొరియా నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇటీవల దక్షిణకొరియా పార్లమెంట్ సభ్యులతో జరిగిన నేషనల్ ఇంటెలిజెన్స్ సర?వస్(ఎన్ఐఎస్) ఉన్నతాధికారులు సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చింది. ఈ నెలాఖరున జరిగే అధికార కమ్యూనిస్ట్ పార్టీ విస్తృత సమావేశంలో కిమ్ వచ్చే ఐదేళ్లలో సాధించాల్సిన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలను వెల్లడించడంతోపాటు తన అధికార నియంత్రణను పదిలం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటారు. కిమ్ తన కుమార్తె కిమ్ జుయేను మొట్టమొదటిసారిగా 2022 నవంబర్‌లో జరిగిన క్షిపణి పరీక్షను తిలకించేందుకు తనతోపాటు తీసుకువచ్చారు. అప్పటి నుంచి తరచూ తండ్రితో కలిసి ఆయుధ పరీక్షలు, సైనిక కవాతులు, ఫ్యాక్టరీల ప్రారంభం వంటి కార్యక్రమాల్లో పాల్గొంటోంది. గతేడాది సెపట?టంబర్‌లో కిమ్ చైనా పర్యటనకు కుమార్తెను వెంటబెట్టుకెళ్లారు. జనవరిలో నూతన సంవత్సరం రోజున తల్లిదండ్రులతోపాటు రాజధాని ప్యాంగ్యాంగ్‌లోని కుమ్‌సుసన్ ప్యాలెస్‌కు వెళ్లింది. అక్కడ మొదటి, రెండో తరం పాలకులైన ముత్తాత కిమ్--2 సంగ్, తాత కిమ్ జొంగ్--2ల మాసోలియంలున్నాయి. ఉత్తర కొరియా తర్వాతి తరం పాలకురాలు కిమ్ జుయే అనే విషయం ఈ పరిణామంతో రూఢీ అయిందని విశ్లేషకులు అంటున్నారు. కిమ్ జొంగ్--2 అకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడటంతో 2010లో జరిగిన పార్టీ సమావేశంలో కిమ్ జొంగ్ ఉన్(26)ను అధికారికంగా వారసుడిగా ప్రకటించారు. 2011లో తండ్రి చనిపోయాక కిమ్ అధికార పగ్గాలు చేపట్టారు. అప్పటికి ఆయనకు సరైన పాలనా పరమైన అనుభవం లేదు.

## గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా చేసింది

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్ తయారీ యూనిట్ అయిన ఇందాపూర్ ఫుడ్స్ అండ్ డెయిరీ ప్రొడక్ట్స్.. టీటీడీకి కేజీ నెయ్యిని రూ. 278 నుంచి రూ. 306 ధరలకే సరఫరా చేసిందని భూమన గుర్తుచేశారు. రూ. 300 లోపు నాణ్యమైన నెయ్యి ఎలా వస్తుందని ఇప్పుడు ప్రశ్నిస్తున్న చంద్రబాబు, ఆనాడు సరఫరా చేసిన నెయ్యి నాణ్యతపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆశ్చర్యకరంగా, ఎన్డీయే అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే యూనిట్ సరఫరాదారుగా వచ్చి, ఇప్పుడు కేజీ నెయ్యిని ఏకంగా రూ. 658కి సరఫరా చేస్తోందని భూమన ఆరోపించారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత హెరిటేజ్ తయారీ యూనిట్, కర్ణాటకకు చెందిన మరో సంస్థతో కలిసి టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తోందని తెలిపారు.గతంలో రూ. 278కి సరఫరా చేసినప్పుడు నాణ్యమైనదిగా భావించి, ఇప్పుడు ధరను రూ. 658కి ఎలా పెంచారని.. దీని వెనుక ఏదైనా వ్యాపార ఒప్పందం ఉందా అని సీఎం సమాధానం చెప్పాలని భూమన నిలదీశారు. గతంలో చంద్రబాబు హయాంలో ఈ రెండు యూనిట్లు 40 లక్షల కేజీలకు పైగా నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని, దీనిపై ఆయన వివరణ ఇవ్వాలని భూమన డిమాండ్ చేశారు.

## అల్లు అర్జున్ సిగ్గుపడేలా అంబటి రాంబాబు సైగలు ఉన్నాయి

ఈ క్రమంలో అంబటిపై టీడీపీ ఎమ్మెల్సీ, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హీరో అల్లు అర్జున్ కూడా సిగ్గుపడేలా అంబటి సైగలు ఉన్నాయని ఆమె ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలను దోచుకున్న అంబటి... ఇప్పుడు కులం కార్డు బయటకు తీశారని పంచుమర్తి మండిపడ్డారు. అంబటిలాంటి అరాచక శక్తులకు కులాన్ని వాడుకునే అర్హత లేదని అన్నారు. కాపులతో పాటు, ఇతర సామాజిక వర్గాలను కూడా ఇబ్బంది పెట్టిన చరిత్ర అంబటిదని దుయ్యబట్టారు. చిరంజీవి, పవన్ కల్యాణ్ లను జగన్ తిట్టించినప్పుడు అంబటికి కాపు కులం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. బీసీలను, ఆర్యవైశ్యులను అంబటి దోచుకున్నారని మండిపడ్డారు. మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసిన నీచమైన వ్యక్తి అంబటి అని అనురాధ విమర్శించారు. ఆయన ఆడియో కాల్స్ బయటకు వచ్చినప్పుడే కుటుంబ సభ్యులు గడ్డి పెట్టి ఉంటే... ఈరోజు వారు రోడ్డెక్కాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదని అన్నారు. కాపులను తాగుబోతులు అన్న అంబటిని కాపు సామాజికవర్గం దగ్గరకు రానివ్వదని చెప్పారు.

## జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలంటే ఇష్టం

మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' (మృత్యు వ్యాపారి) అని అభివర్ణించారు. జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలు అంటే ఎంతో ఇష్టమని సోమిరెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. "డిక్కీలో శవాన్ని వేసుకుని వచ్చిన తన ఎమ్మెల్సీ భుజాన్ని తట్టే నైజం జగన్‌ది. తన ర్యాలీలోనే కార్యకర్తలు చనిపోతే కనీసం పరామర్శకు వెళ్లరు. కానీ, బూతులు తిట్టిన వారిని మాత్రం పరామర్శిస్తారు. ర్యాలీలు చేపట్టి ఒకరిద్దరు చనిపోయేలా చేస్తారు. అందుకే జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటాను" అని తీవ్రంగా విమర్శించారు. కేవలం శవ రాజకీయాలు చేసేందుకే జగన్ తన పార్టీని స్థాపించారని ఆయన ఆరోపించారు.రాజకీయ ప్రత్యర్థుల తల్లిదండ్రులను దూషించిన వారిని జగన్ కనీసం కట్టడి చేయరని సోమిరెడ్డి మండిపడ్డారు. రాజకీయాల్లో ఇలాంటి సంస్కృతి మంచిది కాదన్నారు. నేతల తల్లిదండ్రులను దూషించే వారిని కఠినంగా శిక్షించేందుకు వీలుగా రాష్ట్రంలో ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏపీ అసెంబ్లీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ రెడ్డిని 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటూ అభివర్ణించారు.

## అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి...
## మీ తల్లిని అంటే ఒకటా?

శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా? అని ఆయన ప్రశ్నించారు. మహిళల విషయంలో ఎవరు తప్పు చేసినా తప్పేనని అన్నారు. అంబటి రాంబాబు తల్లిని తిట్టిన వీడియోలు ఉన్నాయని తెలిపారు. అంబటిపై దాడి చేయడం వల్లే ఆయన ఘాటుగా స్పందించారని బొత్స అన్నారు. ఆయన విజ్ఞత కలిగిన వ్యక్తి కాబట్టే క్షమాపణ చెప్పారని తెలిపారు. అంబటిని వేధించిన వారంతా భవిష్యత్తుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడి చేయడం సరికాదని అన్నారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై కూడా దాడి చేశారని విమర్శించారు. మహిళలను బయటకు తీసుకొచ్చి రాజకీయ మైలేజీ కోసం ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై రచ్చ మొదలైంది. ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతోందని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. తమకు వాకౌట్ చేయడం ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెబితే వినాలని, అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు.వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ, రూ.8,500 కోట్లు బకాయిలున్నాయని, కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.700 కోట్లు మాత్రమే చెల్లించిందని, ఇంకా రూ.7,800 కోట్లు పెండింగ్ ఉన్నాయని ఆరోపించారు. జగన్ హయాంలో బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లించామని, కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టిందని మండిపడ్డారు.మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్పందిస్తూ, వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెబుతున్నారని, ఏ క్వార్టర్‌కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అబద్ధమని అన్నారు.బొత్స సత్యనారాయణ మళ్లీ స్పందిస్తూ, గత ప్రభుత్వం రూ.4,000 కోట్లు బకాయి పెట్టిందని చెప్పడం అసత్యమని, ఎన్నికల కోడ్ వల్ల ఒక్క క్వార్టర్ మాత్రమే పెండింగ్ అయిందని, అది కూడా అప్పటి ప్రతిపక్షం (టీడీపీ) ఈసీకి ఫిర్యాదు చేయడం వల్ల జరిగిందని అన్నారు. పెండింగ్ బకాయిలు ఎప్పటికి చెల్లిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే తక్కువగా ఉన్నాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.ముందుగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని అన్నారు.దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, మండలి వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెబుతున్నారని, 2020- 2021 ఏడాది క్యూ-4 పెండింగ్ 683.1 కోట్లు, 2023-24 క్యూ-2, క్యూ-3, క్యూ-4 బకాయిలు 1753.98 కోట్లు, 2023-24 ఏడాది గమనిస్తే ఎంటీఎఫ్ ఎరియర్లు సుమారు రూ.895 కోట్లు బకాయిలు పెట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించినట్లు సభ్యులు చెబుతున్నారని, ప్రభుత్వం మారే సమయంలోనూ రూ.645 కోట్ల బకాయిలు చెల్లించలేదని అన్నారు.తాను ఈ విషయాలను పూర్తి ఆధారాలతో చెబుతున్నానని లోకేశ్ అన్నారు. విద్యాశాఖ మంత్రిగా మాట్లాడేందుకు తనకు హక్కు ఉందని స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ, వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల బకాయిలు లేవని, రెండు వాయిదాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇంటర్ విద్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు.వైసీపీ వాకౌట్ చేయడంపై నారా లోకేశ్ స్పందించారు. "నిజాలు చేదుగా ఉంటాయి. వైసీపీ సభ్యులు అబద్దాలు చెప్పి బయటకు వెళుతున్నారు. ఇంటర్ విద్యపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70 వేల మంది విద్యార్థులు పెరిగారు. అదీ ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం పుస్తకాలు, బ్యాగ్స్ ఇవ్వలేదు. మధ్యాహ్న భోజనం రద్దు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు. మేం ఇంటర్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్దరించాం. పుస్తకాలు ఇస్తున్నాం. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళతారు. హాయిగా టీ తాగి ఆ తలుపు నుంచి వస్తారు" అని ఎద్దేవా చేశారు.చిత్తశుద్ధి ఉంటే వైసీపీ మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే సమాధానం ఇస్తున్నామని అన్నారు. సమస్యలు లేవని మేం చెప్పడం లేదన్నారు. వాటిని వినడానికి అలాగే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.పరదాలు కట్టుకుని తాము తిరగడం లేదని మంత్రి లోకేశ్ అన్నారు. ఇప్పుడు అసెంబ్లీకి ముఖ్యమంత్రి వస్తుంటే ప్రజలు నవ్వుతూ చేతులు ఊపుతున్నారని, గత ముఖ్యమంత్రి మాత్రం రోడ్లపై 3వేల మంది పోలీసులను పెట్టేవారని ఎద్దేవా చేశారు. నాడు యుద్ధవాతావరణం ఉండేదని అన్నారు. ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా, హాయిగా తిరగగలుగుతున్నారని, ఇదీ తమ చిత్తశుద్ధి అన్నారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, విపక్ష నేతను పిలిపించాలని అన్నారు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అయ్యారని విమర్శించారు. ప్రశ్నించే హక్కు తనకు ఉందని, వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పాఠశాలలకు సంబంధించి శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. 2020 నుంచి 2026 వరకు ఆర్థిక సంవత్సరాల వారీగా మనబడి నాడు-నేడు, మనబడి-మన భవిష్యత్ పథకాల కింద ఖర్చు చేసిన నిధుల వివరాలు, ఆయా పథకాల కింద పూర్తిగా అభివృద్ధి చేసిన, ఇంకా అభివృద్ధి చేయాల్సిన పాఠశాలల వివరాలపై సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, టి.కల్పలత, ఎంవీ రామచంద్రారెడ్డి ప్రశ్నించారు.మంత్రి లోకేశ్ స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం రూ.7,500 కోట్లు ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అయితే ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని తాను సూచించానని అన్నారు. 18 అంశాలపై ఈ రేటింగ్ ఇచ్చి పలు అంశాలను గమనించామని అన్నారు. సుమారు 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే తక్కువగా ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని అన్నారు. క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా ముఖ్యమని అన్నారు. నేను చిత్తూరు పర్యటకు వెళ్లినప్పుడు కొన్ని పాఠశాలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు లేవు. పేయింటింగ్, కూర్చోవడానికి బెంచీలు, ఇతర మౌలిక సదుపాయాలు లేవు. ముందు లీక్ ప్రూవ్ బిల్డింగ్స్, బెంచీలు, పెయింటింగ్, ఫర్నిచర్, వాటర్, టాయిలెట్స్ అందించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. పాఠశాలల్లో పెండింగ్ వర్క్స్ ఎక్కడ ఉన్నాయో మొత్తం సమీక్ష చేస్తున్నాం. జీవో 117కు ప్రత్యామ్నాయంగా మోడల్ ప్రైమరీ స్కూల్స్ కింద తరగతికో ఉపాధ్యాయుడు విధానాన్ని తీసుకువచ్చాం. గతంలో కేవలం 3 శాతం పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడు ఉంటే ఇప్పుడు 33 శాతానికి తీసుకువచ్చాం.

# పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవు

తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు.శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం,c అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.వారసత్వం, కళాసంపద, ధర్మ పరిరక్షణ.. ఆలయాల చుట్టూనే ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. నాగరికతకు ఆలయాలు చిహ్నాలని పేర్కొన్నారు. శ్రీకాళహస్తిలో గిరి ప్రదక్షిణను శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు డిప్యూటీ సీఎం. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి ఆలయ దర్శనానికి త్వరలోనే తప్పకుండా వస్తానన్నారు. జగన్ హయాంలో పలు ఆలయాల్లో అపచరాలు చాలా జరిగాయని ఈ సందర్భంగా ప్రస్తావించారాయన.వైసీపీ హయాంలో పాలకమండళ్లు వారి విధులను సరిగ్గా నిర్వహించి ఉంటే తిరుమలతో పాటు ఆలయాల చుట్టూ ఇన్ని అపచారాలు జరిగేవి కాదని పవన్ తెలిపారు. రాజకీయాలకు తావు లేకుండా దేవుడికి కృతజ్ఞత పూర్వకంగా పాలకమండళ్లు పని చేయాలని సూచించారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు రూ.10 కోట్ల రూపాయలు వెచ్చించామని తెలిపారు. ప్రతి ఒక్క భక్తునికీ ఈ గిరి ప్రదక్షిణతో ద్వారా కైలాసగిరి ప్రదక్షిణ చేసిన ఫలతం దక్కాలన్నారు. 22 ప్రధాన ఆలయాలతో పాటు అనేక ఆలయాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని పవన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేంద్ర బడ్జెట్‌పై చర్చలు కొనసాగాయి. 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను మోసుకెళ్లే బడ్జెట్ ఇదని చెప్పుకొచ్చారు. అపార అనుభవంతో గత ప్రభుత్వ వారసత్వ సమస్యలను సీఎం చంద్రబాబు పరిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. మరో మూడు నెలల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించారు. 'నీలో సాహసం ఉంటే దేశం అంధకారంలో ఉంటుందా...' అని కవి శేషేంద్ర చెప్పిన కవితను.. మోదీని ఉద్దేశించి కొనియాడారు పవన్ కల్యాణ్ సంక్షేమ ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని.. ఇందుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. 15,016 ఆలయాలకు పాలకమండళ్లను వేయాల్సి ఉందని తెలిపారు.

# అందుకే ఏకైక ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు

ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ జగన్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. 'అందరూ యుద్ధంలో ఉన్నారు. నా కంటే మీకే ఇంకా బాగా తెలుసు. అందుకే మీరు కూడా సమర్థవంతంగా పోరాడతారు. మనకు శాసనసభలో బలం తక్కువ. అక్కడ మన గొంతు వినపడకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ మాత్రమే. అయినా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదు. ఎందుకంటే, మనకు ఆ గుర్తింపును ఇస్తే, విపక్ష నేతకు కూడా సీఎంకు ఎంత సమయం ఇస్తారో దాదాపుగా అంతే సమయం మాట్లాడే అవకాశం ఇవ్వాల్సి వస్తుంది. అలా ఇవ్వడం ఇష్టం లేదు కాబట్టే, మన పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై గొంతెత్తలేం కాబట్టి, ఇక్కడ మీడియాతో మాట్లాడుతున్నాం. ఆధారాలతో సహా, అన్నీ వివరిస్తున్నాం' అన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కౌన్సిల్‌లో మనకు బలం ఉంది. కాబట్టి మనకు మాట్లాడే అవకాశం వస్తుంది. మనకు మైక్ ఇస్తారు కాబట్టి, ప్రజల సమస్యలను గట్టిగా వినిపించే వీలుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ మీకు తెలుసు. సబ్జెక్టుల వారీగా పూర్తి అవగాహన పెంచుకోండి. అప్పుడే మనం గట్టిగా మాట్లాడగలం. దేనికైనా మంచి ప్రిపరేషన్ అవసరం. అవగాహన పెంచుకుంటే బాగా మాట్లాడగలుగుతాం. ఏ అంశంపై మాట్లాడినా తగిన ఆధారాలు, సాక్ష్యాలు చూపి మాట్లాడాలి. అప్పుడే మన గొంతు బలంగా పోతుంది. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడు, భూమన కరుణాకర్‌రెడ్డిలపై దాడులు కానీ, కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు.. ఇవన్నీ తిరుమల లడ్డూ వ్యవహారంలో ప్రశ్నించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు చేసినవే. చివరకు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మనం గుళ్లలో పూజలు చేసినా, చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. ఏకంగా భౌతిక దాడులు చేస్తున్నారు. ఒక అబద్ధం సృష్టించి, దానికి రెక్కలు కట్టి ప్రచారం చేయడం తొలిసారి చూస్తున్నాం. అసలు కల్తీ నెయ్యి సరఫరాకు, వైఎస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేదు. టీటీడీలో నెయ్యి సేకరణకు ఒక నిర్దిష్టమైన పటిష్ట విధానం ఉంది. నెయ్యి తెచ్చిన ట్యాంకర్లు కేంద్ర ప్రభుత్వం అక్రిడేటెడ్ ల్యాబ్ నుంచి సర్టిఫికెట్ తీసుకురావాలి. అలా వచ్చిన ట్యాంకర్‌లోని నెయ్యిని మళ్లీ టీటీడీ కూడా పరీక్షిస్తుంది. ఆ రిపోర్టు కూడా పాజిటివ్‌గా ఉంటేనే లోపలికి పంపిస్తారు. ఇదే పద్ధతిలో నాణ్యత లేక మన హయాంలో 18 సార్లు ట్యాంకర్లు వెనక్కు పంపాం. అంతకు ముందు చంద్రబాబు హయాంలో కూడా 201419 మధ్య 15 ట్యాంకర్లు వెనక్కు పంపారు. మరి ఇలాంటి పద్ధతి ఉన్నప్పటికీ కూడా దొడ్డిదారిన రిజెక్ట్ చేసినవి, తిరిగి టీటీడీకి వచ్చాయంటే, దానికి సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే కదా? మరి వీటన్నింటినీ మన పార్టీకి, మన ప్రభుత్వ కాలానికి ఆపాదించి రోజూ బురద చల్లుతున్నారు. వాస్తవానికి సీబీఐ చార్జిషీటులో అభియోగాలు ఎదుర్కొంటున్న కంపెనీలే 201419 మధ్య కూడా నెయ్యిని సరఫరా చేశాయి. ప్రీమియర్ డెయిరీ 2016, 2017, 2018లో కూడా నెయ్యి సరఫరా చేసింది. కానీ, కేవలం మన ప్రభుత్వానికి ఆపాదించి కుట్రలు చేస్తున్నారు.

# జగన్ హయాంలో మద్యనిషేధం పేరుతో రేట్లు పెంచారు

సభ్యులు అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి. కల్తీ మద్యానికి సంబంధించి 29 కేసులు నమోదు చేశామని తెలిపారు. కల్తీ మద్యం తరలింపునకు ఉపయోగించిన 34 వాహనాలను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి తీసుకొచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై 31,081 కేసులు నమోదయ్యాయని తెలిపారు.ఈ కేసుల్లో రవాణాకు ఎన్‌డీపీఎల్ అక్రమ రవాణాకు ఉపయోగించిన 10,232 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కల్తీ మద్యం స్కాంపై 13 ల్యాబ్‌లలో సిట్ అధికారులు పరిశీలించిన తర్వాతే విచారణ చేస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి తర్వాత రేట్లు పెంచారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో మద్యం ధర పెంచారని.. చాలా మంది ఈ ధరలు చెల్లించలేక జంగారెడ్డిగూడెం లాంటి చోట కల్తీ మద్యం తాగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సరఫరాను నాడు అంతా ఒక మాఫియాలా చేశారని ఆరోపించారు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో వైసీపీ హయాంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా నిందితులుగా ఉన్నారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ కల్తీ లిక్కర్ సరఫరా జరగకుండా నవోదయం పేరుతో క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు.జగన్ హయాంలో దశలవారీ మద్యం నిషేధమని చెప్పి తుంగలో తొక్కిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కేసులో ముద్దాయిల్లో విజయసాయి రెడ్డి ఒకరిగా ఉన్నారని ప్రస్తావించారు. కింగ్ పిన్, ఆయన వెనుక ఉన్న కింగ్ ఎవరో ఈ కేసులో బయటకు రావాలని చెప్పారు. రూ.3,500 కోట్ల స్కాంలో 360 రోజులయినా బెయిల్ ఇవ్వమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారుఈ కేసుపై సిట్ అధికారులు విచారణ చేస్తున్నారని.. ఈ స్కాంలో రూ.3500 కోట్లు కుంభకోణం జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. మద్యం ధర పెంచితే తాగరనే సాకుతో నాణ్యమైన మద్యాన్ని మందుబాబుల నుంచి దూరం చేశారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యాన్ని రూ.99లకే అందిస్తోందని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో తప్పు చేశారని.. నాటి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన విధానం మంచిది కాదని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్ ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాతనం తెలంగాణ తత్వమని చెప్పారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్టేనని అన్నారు.ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.

# ప్రత్యేక హోదా అడిగే సత్తా జగన్‌కు లేదు

ఎప్పుడో చచ్చిపోయిందని ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సువర్ణ అధ్యాయం మొదలవుతుందని అన్నారు. 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర'లో భాగంగా గురువారం ఆమె నెల్లూరు జిల్లాలో పర్యటించారు. మనుబోలు మండలం అక్కంపేటలో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. తొలుత తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని అడిగే ఒక్క నాయకుడు కూడా రాష్ట్రంలో లేరు. రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలు బీజేపీకి బినామీలుగా మారారు" అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తోందని, పథకం పునరుద్ధరణ జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.అనంతరం కావలి మండలం ఆముదాలదిన్నెలోనూ షర్మిల పర్యటించి, ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.అనుభవం లేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకేపై విజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.సేలంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో విజయ్ మాట్లాడారు. 'నా ఓటు.. నా హక్కు. ఎవరూ దాన్ని కొనలేరు' అంటూ ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఎన్నికల సమయంలో అనేక మంది వచ్చి మీకు వేల రూపాయలు ఇస్తారు. అది మీ డబ్బే.. దాన్ని తీసుకోండి. సొమ్ము తీసుకున్న తర్వాత.. గట్టిగా విజిల్ వేయండి' అని విజయ్ తన పార్టీ గుర్తును ప్రస్తావించారు. ఈ పోరాటం డీఎంకే, టీవీకే మధ్యనే ఉందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విజయ్ ఆరోపించారు. హామీలపై ప్రభుత్వం ప్రజలకు అసత్యాలు చెబుతూనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఉందంటూ సీఎం గొప్పలు చెబుతున్నారని, అయితే వారిపై నేరాలు ఎందుకు పెరుగుతున్నాయని టీవీకే చీఫ్ ప్రశ్నించారు. తాను ఏ పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రాలేదని, రాష్ట్ర ప్రజల కోసం మాత్రమే వచ్చానని స్పష్టంచేశారు.దోపిడీల్లో కూడా అనుభవం ఉంది. కానీ మాకు అందులో కూడా అనుభవం లేదు' అని కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్‌తో పొత్తుకు రెడీ అంటున్న స్టాలిన్.. కాంగ్రెస్‌తో పొత్తు పనిచేయదంటూ గతంలో చేసిన వ్యాఖ్యలను విజయ్ గుర్తుచేశారు.తమిళనాడులోని మహిళలకు డీఎంకే ప్రభుత్వం రూ.5,000 అకౌంట్లో వేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ అంశంపై టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్ స్పందించారు. ఎప్పుడూ లేనిది ఇప్పుడు ఒకేసారి అడ్వాన్స్‌గా డబ్బులు వేయడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాదు.. మహిళలు ఆ డబ్బులు తీసుకుని, తన పార్టీ టీవీకేకు అండగా నిలవాలని సూచించారు. తన విజిల్ గుర్తు అధికార పార్టీని భయపెడుతోందని, అందువల్లే ఈ డబ్బులు పంపిణీ చేశారని విజయ్ అభిప్రాయపడ్డారు.

# బేతనియ మినిస్ట్రీస్‌కు రూ.70 వేల విలువైన సౌండ్ సిస్టం ఉచితంగా అందజేత







**డోన్ టౌన్, ఫిబ్రవరి 13,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ అధినేత మాకం శేషావలి సమాజ సేవా దృక్పథంతో బేతనియ మినిస్ట్రీస్ అధినేత ఆదాం కి సుమారు రూ.70 వేల విలువ చేసే ఆధునిక సౌండ్ సిస్టంను ఉచితంగా అందజేశారు. మతపరమైన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సభలు మరియు సువార్త ప్రచార కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సౌండ్ సిస్టం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. సమాజానికి ఆధ్యాత్మిక సందేశాలను విస్తృతంగా చేరవేయాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బైబిల్ మిషన్ బిషప్ బందెల రాజు (ఏ.ఓ),ప్రవీణ్ డిజిటల్ షాప్‌లో ప్రార్థనలు నిర్వహించి సౌండ్ సిస్టంను ప్రార్థనల మధ్య ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని, దాతృత్వం ద్వారా దేవుని సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. బేతనియ మినిస్ట్రీస్ అధినేత ఆదాం గారు మాట్లాడుతూ, తమ మినిస్ట్రీస్ కార్యక్రమాలకు ఇది ఎంతో ఉపయోగకరమని, ఈ సహాయానికి ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ అధినేత మాకం శేషావలి గారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు శ్యాంసన్, డేవిడ్, రాజ్ కుమార్, జాన్సన్ బాబు, సొలోమోన్, ఇస్సాకు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మగుండ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వెల్దుర్తి సీఐ యుగంధర్ దంపతులు



**వెల్దుర్తి, ఫిబ్రవరి 13, (సీమకిరణ న్యూస్) :** శుక్రవారం బ్రహ్మగుండ క్షేత్రంలో వెల్దుర్తి సీఐ యుగంధర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఆంజనేయులు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకుడు శేఖర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ రమాకాంత్ రెడ్డి సీఐ దంపతులకు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి దేవుని ఆశీర్వాదాలు అందజేశారు. పూజల అనంతరం ఆలయ ప్రతినిధులు దేవుని చిత్రపటాన్ని సీఐ యుగంధర్ దంపతులకు స్మారకంగా అందించారు. వారు ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# అమృతం కన్నా పవర్‌ఫుల్.. రోజూ గ్లాస్ తాగారంటే, బండరాళ్లయినా కరగాల్సిందే..



రోజును ఎల్లప్పుడూ టీ, కాఫీకి బదులుగా నీటితో ప్రారంభించాలి. ముఖ్యంగా ఎవరైతే మూత్రపిండాల సమస్యలను ఎదుర్కొంటున్నారో.. వారు తప్పకుండా ఉదయం ఖాళీ కడుపుతో ఈ 5 సహజ పానీయాలు తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మన శరీరంలో మూత్రపిండాలు (కిడ్నీలు) ఒక ముఖ్యమైన ఫిల్టర్ల వలె పనిచేస్తాయి. రక్తాన్ని శుభ్రపరిచి, వ్యర్థాలను, అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకు పంపడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, మారిన జీవనశైలి, సరైన నీరు తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల మూత్రపిండాల్లో చిన్న చిన్న రాళ్లు ఏర్పడటం సాధారణ సమస్యగా మారింది.

1. నిమ్మకాయ నీరు: నిమ్మకాయలో ఉండే సిట్రిక్ యాసిడ్ మూత్రంలో ఉండే కాల్షియం స్ఫటికాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. ప్రతిరోజూ ఉదయం గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ పిండి తాగడం వల్ల రాళ్లు ఏర్పడే అవకాశాలు తగ్గుతాయి. ఇప్పటికే ఉన్న రాళ్లు క్రమంగా కరిగి బయటకు వస్తాయి.

2. సెలెరీ నీరు: సెలెరీ మూత్రపిండాలకు సహజమైన డీటాక్స్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరం నుంచి విషాన్ని తొలగించే మూత్రవిసర్జన లక్షణాలను కలిగి ఉంటుంది. ఒక టీస్పూన్ సెలెరీని రాత్రిపూట నీటిలో నానబెట్టి, ఉదయం వడకట్టిన తర్వాత తాగాలి. ఈ పానీయం మూత్రపిండాల్లో రాళ్లను తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

3. కొబ్బరి నీళ్లు: కొబ్బరి నీళ్ళు ఎలక్ట్రోలైట్లతో సమృద్ధిగా ఉంటాయి. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతాయి. ఇది మూత్ర పరిమాణాన్ని పెంచుతుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ళు, ఇతర విష పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వారానికి 3%-%4 సార్లు కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉంటాయి.

4. పాలకూర, కొత్తిమీర నీరు: కొత్తిమీర, పాలకూర రెండింటిలోనూ నిర్విషీకరణ లక్షణాలు ఉన్నాయి. వాటిని మరిగించి, నీటిని వడకట్టి, చల్లబరిచిన తర్వాత తాగాలి. ఈ పానీయం మూత్రపిండాలను శుభ్రపరుస్తుంది. మూత్రం ద్వారా రాళ్లను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

5. పసుపు నీరు: పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, డీటాక్సిఫైయింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ప్రతి ఉదయం గోరువెచ్చని పసుపు నీటిని తాగడం వల్ల మూత్రపిండాల వాపు తగ్గుతుంది. శరీరం నుంచి విషాన్ని తొలగిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్ల ప్రారంభ లక్షణాలలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది

# ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు రావడం హర్షణీయం

**ఆలయ ఈవో ఆంజనేయులు**

**బ్రహ్మగుండేశ్వర ఆలయం ప్రధాన ముఖద్వారానికి నూతన టేకు తలుపులు**

**దాతల సేవతో వైభవంగా ప్రారంభం**



**వెల్దుర్తి, ఫిబ్రవరి 13, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం సమీపాన గల బ్రహ్మగుండ క్షేత్రం గల ప్రసిద్ధ బ్రహ్మగుండేశ్వర ఆలయ ప్రధాన ముఖద్వారానికి దాతల సహకారంతో నూతన తలుపులను అమర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పడిన దాతలు వాణిశ్రీ, టి.ఈ. మాధవ కృష్ణ గౌడ్ దంపతులు మరియు జానకి, పార్థసారథి గౌడ్ దంపతులు కలిసి రూ.2.30 లక్షల వ్యయంతో కూడిన టేకు చెక్కతో ప్రత్యేక నమూనాలతో ముఖ ద్వారం తలుపులను తయారు చేయించి అమర్చినారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆలయ ఈవో ఆంజనేయులు మరియు సింగిల్ విండో ఛైర్మన్ బొమ్మనా రమాకాంత్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యుడు బొమ్మన రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ తలుపులను ముఖ ద్వారమునకు అమర్చారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, దాతలను ఆలయ కమిటీ సభ్యులు పూలమాల,శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈవో ఆంజనేయులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు రావడం హర్షణీయమని, దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. సింగిల్ విండో ఛైర్మన్ రమాకాంత్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు బొమ్మన రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల సహకారం వల్ల ఆలయంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దాతలు మాట్లాడుతూ తమ వంతుగా ఆలయానికి సేవ చేయడం ఆనందంగా ఉందని భక్తులందరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూనిక్ ఐడి తప్పనిసరి



పత్తికొండ సహాయ వ్యవసాయ అధికారి విజయ్ మోహన్ కుమార్

**వెల్దుర్తి, ఫిబ్రవరి 13, (సీమకిరణం న్యూస్) :** రైతులకు యూనిక్ ఐడి తప్పనిసరి అని పత్తికొండ సహాయ వ్యవసాయ అధికారి విజయ్ మోహన్ కుమార్ తెలిపారు. శుక్రవారం వెల్దుర్తి మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పత్తికొండ సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్ విజయ్ కుమార్ రైతులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ వ్యవసాయ రాయితీ పథకాలను పొందాలంటే రైతులు తప్పనిసరిగా యూనిక్ ఐడి నమోదు చేసుకోవాలని సూచించారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, రాయితీపై విత్తనాలు మరియు వ్యవసాయ పనిముట్లు, యూరియా మరియు ఇతర ఎరువులు, మద్దతు ధరపై పంట దిగుబడుల అమ్మకం, సున్నా వడ్డీ రుణాలు వంటి పథకాలకు రైతు యూనిక్ ఐడి నెంబర్ తప్పనిసరి చేయబడిందని తెలిపారు. ఈ సందర్భంగా వెల్దుర్తి రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న యూనిక్ ఐడి నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి, రైతులకు పూర్తి సమాచారం అందిస్తూ త్వరితగతిన నమోదు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే పత్తికొండ నియోజకవర్గంలోని రైతులందరూ తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి యూనిక్ ఐడి నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు కోసం రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు మరియు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. వెల్దుర్తి మండలంలో పంట నమోదు కార్యక్రమం ఇప్పటికే 80% పూర్తయిందని, ఫిబ్రవరి 26వ తేదీతో గడువు ముగుస్తుందని పేర్కొన్నారు. గడువులోపు పంట నమోదు పూర్తిచేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్ విజయ్ కుమార్ తో పాటు వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఆర్ అక్బర్ బాషా, వ్యవసాయ విస్తరణ అధికారులు మాలిని దేవి, సంధ్యా రాణి మరియు రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన**

**వెల్దుర్తి బీసీ బాలికలవసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన**




**వెల్దుర్తి, ఫిబ్రవరి 13, (సీమకిరణం న్యూస్) :** పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలని కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన తెలిపారు. శుక్రవారం కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి బీ.సీ. బాలికల వసతి గృహాన్ని కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెల్దుర్తి బీసీ బాలికల వసతి గృహానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థినిలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటాలని పోయిన ఏడాది విద్యార్థినిల మార్కులను దాటేలా కృషి చేయాలని విద్యార్థినీలకు పరీక్షల్లో విజయం సాధించడానికి అవగాహన కల్పించారు. స్టాక్ రిజిస్టర్, కిచెన్, విద్యార్థినిల విశ్రాంతి గదులు, వాష్రూమ్స్, విద్యార్థుల స్టడీ రూమ్స్, మరియు హాస్టల్ ప్రాంగణం అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. వసతి గృహము చాలా పరిశుభ్రంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాన్ని ఉత్తమంగా తీర్చిదిద్ది పరిశుభ్రతను పాటించి విద్యార్థినుల ఉత్తమ ఫలితాల కోసం కృషి చేస్తున్న వసతి గృహ అధికారిణి గిరిజాదేవిని కే. ప్రసూన ప్రశంసించారు.

# ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సంత్ సేవా లాల్ జయంతి వేడుకలు







**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 13, (సీమకిరణం న్యూస్):** కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కైలాస్ నాయక్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫెడరేషన్ ఉద్యోగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కార్యక్రమ ప్రారంభంలో అతిథులు, ప్రిన్సిపాల్ మరియు కళాశాల లెక్చరర్లు కలిసి సంత్ సేవా లాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ సంత్ సేవా లాల్ మహారాజ్ గారి జీవితం ఆదర్శప్రాయమైందని, ఆయన బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించడంలో ఆయన చేసిన కృషి స్మరణీయమని తెలిపారు. విద్యార్థులు ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొంది, సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్. కైలాస్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవా లాల్ మహారాజ్ లంబాడి సమాజ గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడని కొనియాడారు. సమాజ హక్కుల పరిరక్షణలో ఆయన బోధనలు ఎంతో ఆదర్శవంతమైనవని పేర్కొన్నారు. అనంతరం నేనావత్ రాము నాయక్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి విద్యే ప్రధాన సాధనమని, విద్యార్థులు కృషితో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ వాణి ప్రసన్న, రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, జబీన్ అక్తర్, సుజాత, లక్ష్మి,సోమేష్, పార్థసారథి పటేల్, ఉల్గోజి రావు, చిన్న మల్లేశ్వరుడు , శ్రీధర్ మూర్తి, బాల శంకర్, మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ ఎప్పుడు చేయాలి..? భోజనానికి ముందా.. తర్వాతా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



వాకింగ్ మన హెల్త్ కి ఎంత బెనిఫిట్ అనేది అందరికీ తెలుసు. ఇది ఒక పవర్ ఫుల్ వ్యాయామం.. గుండెకు మంచిది, స్ట్రెస్ తగ్గిస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాలా పెద్దది. అయితే చాలా మందికి వచ్చే బిగ్గెస్ట్ డౌట్ ఏంటంటే.. అసలు ఈ వాకింగ్ ను ఎప్పుడు చేయాలి..? ఖాళీ కడుపుతో వాకింగ్ చేయాలా..? ఈ కన్ఫ్యూజన్ చాలా మందిలో ఉంటుంది.లేక భోజనం తర్వాత చేయాలా..? నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఖాళీ కడుపుతో వాకింగ్**

ఉదయాన్నే నిద్రలేవగానే ఖాళీ కడుపుతో కాసేపు వాకింగ్ చేయడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగి శక్తిగా మారుతుంది. దీన్ని ఫాస్టెడ్ కార్డియో అంటారు. దీనివల్ల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. ఉదయపు వాకింగ్ మనసుకి ప్రశాంతతను ఇస్తుంది. భోజనానికి ముందు వాకింగ్ చేసే వారికి ఆకలి నియంత్రణ సులభం అవుతుంది. దీంతో ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది.

**మానసిక ఆరోగ్యం**

వాకింగ్ మెదడును చురుకుగా ఉంచుతుంది. హార్మోన్లు సమతుల్యం అవుతాయి. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనానికి ముందు కాసేపు వాకింగ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. పని చేసే వారికి ఇది మంచి మానసిక విశ్రాంతినిస్తుంది.

**భోజనం తర్వాత వాకింగ్**

ప్రాచీన ఆచారాల ప్రకారం.. భోజనం చేశాక కొద్దిసేపు నెమ్మదిగా వాకింగ్ చేయడం జీర్ణక్రియకు మంచిది. ఆధునిక సైన్సు కూడా ఇదే చెబుతోంది. భోజనం చేసిన 15 నిమిషాల్లోపు వాకింగ్ చేయడం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

**గ్లూకోజ్ నియంత్రణకు వాకింగ్**

మీరు వేగంగా నడవకపోయినా.. భోజనం చేశాక చేసే వాకింగ్ కండరాలకు ఆహారంలోని గ్లూకోజ్ ను త్వరగా ఉపయోగించుకునేలా చేస్తుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ప్రత్యేకంగా రాత్రిపూట డిన్నర్ తర్వాత కాసేపు నడవడం మంచి నిద్రకు సహాయపడుతుంది.

**జీర్ణక్రియ వేగవంతం**

భోజనం తర్వాత వాకింగ్ చేయడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, బరువుగా అనిపించడం లాంటి సమస్యలను తగ్గిస్తుంది.అయితే వేగంగా వాకింగ్ చేయడం మాత్రం ఇబ్బందిగా మారవచ్చు.

**సమయం కాదు.. క్రమశిక్షణే ముఖ్యం**

ప్రతి రోజు ఒకే సమయంలో వాకింగ్ చేయడం కంటే.. క్రమం తప్పకుండా వాకింగ్ చేయడమే ముఖ్యమని గుర్తుంచుకోండి. ఉదయం వాకింగ్ వల్ల కొవ్వు తగ్గుతుంది. దీని వల్ల శరీరానికి ఎక్కువ శ్రమ లేకుండానే మంచి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

**మార్నింగ్ వర్సెస్ నైట్ వాకింగ్**

ఉదయాన్నే సూర్యరశ్మిలో వాకింగ్ చేయడం వల్ల శరీరంలో మెలటోనిన్ స్థాయి సమతుల్యం అవుతుంది. ఇది రాత్రిపూట మంచి నిద్రకు సహాయపడుతుంది.

**డయాబెటిస్, ఉన్నవారికి మేలు**

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు, ఇన్సులిన్ రెసిస్టెన్స్ ఉన్నవారు భోజనం తర్వాత కాసేపు వాకింగ్ చేసినప్పుడు రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు సమతుల్యంగా ఉండే అవకాశం ఉంది ఉదయం అయినా, భోజనం తర్వాత అయినా..

# మారిన బ్యాంకింగ్ రూల్స్.. ఆర్బీఐ సంచలన నిర్ణయం.. 7 గంటల తర్వాత ఇవన్నీ బంద్..

ఆర్బీఐ బ్యాంకుల కస్టమర్లకు ఊరట కలిగించింది. బ్యాంకింగ్ రూల్స్‌లో పలు మార్పులు చేసింది. లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు ఇటీవల ఎక్కువైపోతున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని ఆర్బీఐ నిర్ణయించింది. అందులో భాగంగా పలు నియమాలను తీసుకురానుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. పలు బ్యాంకింగ్ రూల్స్‌లో మార్పులు చేసింది. లోన్ రికవరీకి సంబంధించి పలు నిబంధనలను తీసుకొచ్చింది. రికవరి ఏజెంట్ల వేధింపులు, దుష్ప్రవర్తను అడ్డుకుని కస్టమర్లను రక్షించేందుకు కొత్త గైడ్‌లైన్స్‌ను రూపొందించింది. ఏజెంట్లకు స్పష్టమైన మార్గదర్శకాలు బ్యాంకులు తయారు చేయడం, పారదర్శకతను నిర్ధారించడం, ఇబ్బందుల్లో ఉన్న రుణదారులకు పరిష్కారాన్ని అందించడం వంటివి ఈ నియమాల్లో ఉన్నాయి. కస్టమర్లను సంప్రదించే సమయం, కాల్స్‌ను రికార్డ్ చేయడం, దుర్వినియోగ పద్ధతులను నిషేధించడం, బాధ్యతాయుతమైన రుణ వసూలును నిర్ధారించడం వంటి వాటిపై కొత్త నిబంధనలను తీసుకురానుంది.




### 7 గంటల తర్వాత కాల్స్ బంద్

రుణగ్రహీతలకు భారీ ఉపశమనం కలిగించే విధంగా ఆర్బీఐ కీలక నిర్ణయాలు తీసుకుంది. రికవరీ ఏజెంట్ల వేధింపులను నివారించేలా నియమాలను కఠినతరం చేసింది. కేంద్ర బ్యాంకింగ్ అధికారం =దీ× రెండవ సవరణ ఆదేశాలు, 2026 అనే ముసాయిదాను విడుదల చేసింది. రికవరీ ఏజెంట్లు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే కస్టమర్లను సంప్రదించాల్సి ఉంటుంది. ఫోన్ ద్వారా అయినా ఇదే సమయంలో కాంటాక్ట్ అవ్వాలి. ఇక కస్టమర్ల బంధువులు, స్నేహితులు, సహోద్యోగులకు ఫోన్ చేయడం లేదా వేధించడం పూర్తిగా నిషేధం. వివాహాలు, సంతాప కార్యక్రమాలు లేదా పండుగలు వంటి సున్నితమైన సందర్భాలలో సంప్రదించకూడదు. రుణగ్రహీత చెల్లింపు చేయనప్పుడు ముందు బ్యాంకు రసీదు జారీ చేయాలి. అలాగే ఏజెంట్లు కస్టమర్లకు చేసిన కాల్స్ రికార్డులను భద్రపర్చాల్సి ఉంటుంది. సంభాషణలను రికార్డ్ చేయడంతో పాటు కస్టమర్‌కు దీని గురించి ముందుగానే చెప్పాల్సి ఉంటుందని ఆర్బీఐ స్పష్టం చేసింది.

### గూండాయిజం చేయకూడదు

ఇక లోన్ చెల్లించని కస్టమర్‌ను దుర్భాషలాడడం, రుణగ్రహీతలను కించపరచడం, సోషల్ మీడియా ద్వారా ఒత్తిడి తీసుకురాడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం వంటివి సహించేది లేదని ఆర్‌బీఐ మసాయిదా మార్గదర్శకాల్లో స్పష్టంగా తెలిపింది. రికవరీ పేరుతో ఎలాంటి గూండాయిజం అంగీకరించబడదని హెచ్చరించింది. ××దీఖీ అందించే డెట్ రికవరీ ఏజెంట్ల ట్రైనింగ్ ప్రొగ్రాం లేదా ××దీఖీతో టై-అప్ ఏర్పాటై ఉన్న ఏదైనా ఇతర సంస్థ ద్వారా శిక్షణ తప్పనిసరిగా పూర్తి చేయాలి. బ్యాంకు ద్వారా నియమించబడిన రికవరీ ఏజెంట్లు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (IIBF) నుండి సర్టిఫికేట్ పొందారని ఆర్బీఐ పేర్కొంది. ఈ మార్గదర్శకాలు ఆమోదం పొందిన తర్వాత జులై 1 నుంచి అందుబాటులోకి రానున్నాయి. అయిలే లోన్ ఎంత రికవరీ చేస్తే ఏజెంట్‌కు అంత కమిషన్ వస్తుంది. దీంతో కస్టమర్ల పట్ల రికవరీ ఏజెంట్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. హింసకు పాల్పడుతూ వేధిస్తున్నారు.

# వాహనదారులకు కేంద్రం భారీ ఊరట.. టోల్ ఫీజు 25 శాతం తగ్గింపు.. ఫిబ్రవరి 15 నుంచే..




కేంద్ర ప్రభుత్వం వాహనదారులకు ఊరట కలిగించింది. ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ ఫీజును తగ్గించింది. ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. పాక్షికంగా ప్రారంభమైన రోడ్లు, నిర్మాణంలో ఉన్న రోడ్లకు ఇవి వర్తించనుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ చూద్దాం. కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ ఫీజులకు సంబంధించి వాహదారులకు ఊరట కలిగిస్తున్నట్లు ప్రకటించింది. ఎక్స్‌ప్రెస్‌వేలపై వసూలు చేస్తున్న టోల్ ఫీజును తగ్గించనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుందని వెల్లడించింది. టోల్ ఫీజును దాదాపు 25 శాతం తగ్గించాలని నిర్ణయించింది. దీంతో వాహనదారులకు భారీ ఊరట కలగినట్లయిందని చెప్పవచ్చు. ఇప్పటివరకు పనులు పూర్తి కాని ఎక్స్‌ప్రెస్‌వేలపై కూడా ప్రయాణికుల నుంచి అధిక టోల్ ఛార్జీలు నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. దీనిలో మార్పులు చేస్తూ తాజాగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

### టోల్ ఫీజు నియమాల్లో మార్పులు

ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ ఫీజుల విషయంలో నిబంధనలను కేంద్రం సవరించింది. ఇప్పటివరకు ఎక్స్‌ప్రెస్‌వే పూర్తి కాకపోయినా లేదా పాక్షికంగా పూర్తి అయిన వాటిపై కూడా టోల్ ఫీజు వసూలు చేస్తున్నాయి. దీని వల్ల ప్రయాణికులకు నష్టం జరుగుతందనే ఉద్దేశంతో టోల్ ఫీజును తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది. ఇక నుంచి ఈ టోల్ ఫీజు తగ్గింపు అనేది శాశ్వతంగా ఉండదని తెలుస్తోంది. రోడ్డు నిర్మాణ పనులు పూర్తైన తర్వాత సాధారణ ఛార్జీలే వసూలు చేయనున్నారు. కొత్తగా నిర్మించే ఎక్స్‌ప్రెస్‌వేలను ప్రజలు వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. టోల్ ఫీజు తక్కువగా ఉంటే ఎక్కువమంది రోడ్లను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల జాతీయ రహదారులపై కూడా ట్రాఫిక్ తగ్గుతుందని కేంద్రం భావించింది. అందులో భాగంగానే ఈ తగ్గింపును ప్రకటించినట్లు తెలుస్తోంది.

### 2008లో వచ్చిన నియమాల్లో మార్పులు

టోల్ ఫీజును తగ్గించేందుకు జాతీయ రహదారుల ఫీజు నిబంధనల్లో మార్పులు చేశారు. 2008లో ఈ నియమాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ నియమాలను మార్చి ఇప్పుడు టోల్ ఫీజు తగ్గించారు. ఈ టోల్ తగ్గింపు ఏడాది పాటి అమల్లో ఉంటుంది. ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది అమలో?్లకి ఉంటుంది. దీంతో వాహనదారులు ఈ నిర్ణయంతో బెనిఫిట్ జరగనుంది.

# ఐఫోన్ ధరకే లగ్జరీ కార్లు.. అద్దిరిపోయే ఫీచర్లు.. ఎక్కడో కాదు.. మన హైదరాబాద్‌లోనే

సెకండ్ హ్యాండ్ కార్లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఈ మధ్యకాలంలో చాలామంది సొంతంగా కార్లు, బైకులలో తిరిగేందుకే ఇష్టపడుతున్నారు. మరి అలాంటివారి కోసం హైదరాబాద్‌లో కేవలం ఐఫోన్ ధరకే అద్భుతమైన కార్లు అందుబాటులో ఉన్నాయి. అదెక్కడో ఇప్పుడు తెలుసుకుందామా.. ఆ వివరాలు ఇలా.. హైదరాబాద్‌లో షూరూమ్ కార్లకే కాదు.. సెకండ్ హ్యాండ్ కార్లు కూడా ఎక్కువగానే దొరుకుతాయి. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు.. బడ్జెట్ ఫ్రెండ్లీ రేట్లలో కార్లు ఇక్కడ దొరుకుతాయి. కేవలం రూ. 1.5 లక్షల నుంచి ప్రారంభమయ్యే ధరలతో మారుతి స్విఫ్ట్ డిజైర్, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, హ్యుందాయ్ ఐ20 మోడళ్లు మీ సొంతం చేసుకోవచ్చు. 2012 మోడల్ మారుతి స్విఫ్ట్ డిజైర్ విషయానికొస్తే.. ఇది కేవలం 44,000 కిలోమీటర్లు మాత్రమే నడిచింది. అలాగే 18-20 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. పెట్రోల్ వెర్షన్ అయిన దీనికి జచీ+ కిట్‌ను కూడా అమర్చుకోవచ్చు. దీని ధర రూ. 1.5 లక్షల నుంచి రూ. 1.7 లక్షల మధ్య ఉంటుంది. తక్కువ బడ్జెట్‌లో కారు కావాలనుకునేవారికి ఇది బెస్ట్ ఆప్షన్. అలాగే 2014 మోడల్ స్విఫ్ట్ డిజైర్ ఎశ× పెట్రోల్ వెర్షన్ కూడా అందుబాటులో ఉంది. ఇది మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది. దీని మైలేజ్ 16-18 కి.మీ.ల మధ్య ఉంటుంది. ఈ కారు నాలుగు పవర్ విండోలు, ఇన్-బిల్ట్ స్టీరియో, ఎయిర్ కండిషనర్, మిర్రర్ అడ్జస్ట్‌మెంట్ వంటి ఫీచర్లతో వస్తోంది. దీని ధర సుమారు రూ. 3.7 లక్షల నుంచి రూ. 3.8 లక్షల మధ్య ఉంటుంది. డీజిల్ వాహనాల విషయానికొస్తే.. 2016 మోడల్ స్విఫ్ట్ డిజైర్ ఎణ× డీజిల్ వెహికల్ ఉంది. ఇది మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో 20 కి.మీ.ల వరకు మైలేజ్ ఇస్తుంది. ఆటోమేటిక్ ఎలక్ట్రిక్ మిర్రర్‌లు, నాలుగు పవర్ విండోలు, ఇన్-బిల్ట్ స్టీరియో, ఏసీ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. దీని సర్వీసింగ్ ఖర్చు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల మధ్య ఉంటుంది. బ్రిడ్జ్‌స్టోన్ టైర్స్‌తో సహా టైర్ కండిషన్ 70-80 శాతం వరకు బాగుంది. దీని ధర సుమారు రూ. 4.9 లక్షలు. 2017 మోడల్ స్విఫ్ట్ డిజైర్ డీజిల్ వెహికల్ కూడా అందుబాటులో ఉంది. ఇది 78,000 కిలోమీటర్లు నడిచి, సుమారు 20 కి.మీ. మైలేజ్ ఇస్తుంది. నాలుగు పవర్ విండోలు, పవర్ స్టీరింగ్, ఏసీ లాంటి ఫీచర్లు ఉన్నాయి. దీని ధర దాదాపు రూ. 5 లక్షలు. హ్యుందాయ్ బ్రాండ్‌లో, గ్రాండ్ ఐ10, ఐ20 మోడళ్లు కూడా అందుబాటు ధరల్లో ఉన్నాయి. 2014 మోడల్ గ్రాండ్ ఐ10 ఆస్ట్రా(పెట్రోల్, టాప్ ఎండ్) ఎయిర్‌బ్యాగ్, ఇన్-బిల్ట్ స్టీరియో, అల్లాయ్ వీల్స్, ఏబీఎస్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్ లాంటి ఫీచర్లతో వస్తుంది. దీని ధర రూ. 3.5 లక్షల నుంచి రూ. 3.6 లక్షల మధ్య ఉంటుంది. 2017 మోడల్ గ్రాండ్ ఐ10 ఆస్ట్రా(డీజిల్) అయితే ఎయిర్‌బ్యాగ్స్, అల్లాయ్ వీల్స్, టచ్ స్క్రీన్, పుష్ స్టార్ట్ బటన్ లాంటి అధునాతన ఫీచర్లతో వస్తోంది. ఇది 70,000 కిలోమీటర్లు నడిచి, 20-22 కి.మీ. మైలేజ్ ఇస్తుంది, దీని ధర రూ. 4.5 లక్షల నుంచి రూ. 4.6 లక్షల మధ్య ఉంది. కాగా, ఇది హైదరాబాద్ కార్స్ 24 బ్రాంచులు, ఆన్‌లైన్ ద్వారా మీరు



# చెక్ బౌన్స్ అయితే ఎన్నేళ్లు జైలు శిక్ష ఉంటుంది? చట్టం ఏం చెబుతుంది?




చాలా మంది చెక్స్ బౌన్స్ అవుతుంటాయి. అయితే చెక్ బౌన్స్ అయితే ఎలాంటి నియమ నిబంధనలు ఉంటాయో మీకు తెలుసా ఈ విషయంలో చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయి. చెక్ బౌన్స్ అయినట్లతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.. చెక్కుల ద్వారా ఆర్థిక లావాదేవీలు చేసే వారికి ఈ వార్త ఎంతో ముఖ్యం. తరచుగా వివిధ కారణాల వల్ల చెక్కులు బౌన్స్ అవుతాయి. చాలా మంది దీనిని చిన్న తప్పుగా భావిస్తారు. కానీ దాని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. చట్టం ప్రకారం.. చెక్కు బౌన్స్ అయినప్పుడు అవతలి పక్షం లీగల్ నోటీసు పంపి 15 రోజుల్లోపు చెల్లించకపోతే మీరు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టంలోని సెక్షన్ 138 కింద చర్యను ఎదుర్కోవలసి ఉంటుంది. దీని కింద మీకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, చెక్కు మొత్తానికి రెట్టింపు జరిమానా లేదా రెండూ విధించవచ్చు. దీని గురించి వివరాలను తెలుసుకుందాం.


**తక్షణ జరిమానా:**

ఒక వ్యక్తి జారీ చేసిన చెక్కు బౌన్స్ అయితే చట్టపరమైన చర్య తీసుకోకముందే బ్యాంక్ ఛార్జీలు ప్రారంభమవుతాయి. చెక్ లేదా చీూజ౧ ఆదేశం విఫలమైతే బ్యాంక్ బౌన్స్‌కు రూ. 250 నుండి రూ. 750 వరకు జరిమానా విధించవచ్చు. ఈఎంఐ, అద్దె లేదా క్రెడిట్ కార్డ్ చెల్లింపు విఫలమైతే అదనపు బౌన్స్ ఛార్జీలు, ఆలస్య ఛార్జీలు, వడ్డీని కూడా జోడించవచ్చు. దీని అర్థం మీరు 3 సార్లు చెల్లించడంలో విఫలమైతే చట్టపరమైన చర్య తీసుకోకముందే మీకు రూ.2 నుండి 3 వేల నష్టం వాటిల్లవచ్చు.

**క్రెడిట్ స్కోర్‌పై చెడు ప్రభావం:**

చెల్లించడంలో వైఫల్యం మాత్రమే జరిమానా కాదు, మీరు మీ లేదా క్రెడిట్ కార్డ్ బిల్లును సకాలంలో చెల్లించకపోతే రుణదాత మిమ్మల్ని డిఫాల్ట్ లేదా డేస్ పాస్ట్ ద్యూ గా గుర్తిస్తుంది. ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను 50 నుండి 70 పాయింట్ల వరకు తగ్గించవచ్చు. ఒకే ఒక జువీ×ని కోల్పోవడం మిమ్మల్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది.

# ఈ ఒక్క స్టాక్ ఉంటే ఉద్యోగంతో పన్లేదిక.. అప్పుడు రూ. 44.. ఇప్పుడు ఎంతో తెలిస్తే బిత్తరపోతారు




షేర్ 34 ఏళ్లలో 2200 రెట్ల కంటే ఎక్కువ లాభం ఇచ్చిందని చెప్పొచ్చు. ఓ వ్యక్తి 1989లో రూ. 44కు ఈ షేర్ కొనగా.. ఇప్పుడు అది రూ. 1.30 లక్షలు దాటింది. ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఓ ఎగ్జాంపుల్. ఎంఆర్ఎఫ్ షేర్.. భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒక మైలురాయిని సృష్టించిందని చెప్పొచ్చు. రూ. లక్ష మార్క్ తాకిన మొదటి షేర్ ఇదే కావడం విశేషం. ఈ విషయం అందరికి తెలిసిందే. అయితే ఈ షేర్ ద్వారా లాభాల బాట పట్టిన కుటుంబాలు చాలానే ఉన్నాయి. ఆ కోవకు చెందిన ఓ ఫ్యామిలీ గురించి ఇప్పుడు చూసేద్దాం. సిద్ధార్థ్ అనే వ్యక్తి ఒకరు ఎంఆర్ఎఫ్ షేర్లతో తనకున్న అనుభవాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 1989లో ఎంఆర్ఎఫ్ షేర్‌ను కేవలం రూ. 44-45 మధ్య కొనుగోలు చేశానన్నారు. అప్పటి నుంచి 36 సంవత్సరాలుగా ఈ షేర్లను నిలకడగా రాణిస్తూ.. తనకు లాభాలు ఇస్తున్నాయని.. అలాగే ఈ షేర్ ఇప్పుడు రూ. 1.30 లక్షల కంటే ఎక్కువకు చేరుకుంది. అంటే.. ఆ వ్యక్తి పెట్టుబడి కంటే 2200 రెట్ల లాభం ఇచ్చిందని చెప్పొచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఈ బ్లూ-చిప్ కంపెనీ అధిక రాబడిని ఇవ్వడమే కాదు.. డివిడెండ్ ఇచ్చి కూడా మంచి ప్రాఫిట్స్ అందిస్తోంది. ఈ కంపెనీ సంవత్సరాల తరబడి ఇస్తున్న డివిడెండ్‌లతో తన అసలు పెట్టుబడి ఎప్పుడో వచ్చేసిందని.. ప్రస్తుతం ఫ్రీగా ఆ షేర్లు తన దగ్గర ఉన్నట్లేనని చెప్పాడు. భవిష్యత్తులో కూడా కంపెనీ స్ప్లిట్ లేదా బోనస్ లాంటివి ప్రకటిస్తే.. తన లాభం మరింతగా పెరుగుతుందని చెప్పుకొచ్చాడు. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు, స్టాక్ మార్కెట్‌పై ఉన్న భయాలు ఇలాంటి కంపెనీలు మారుస్తాయి. మరి మీరు కూడాస్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటే.. కచ్చితంగా కంపెనీల స్థితిగతులను చూడటమే కాకుండా.. బిజినెస్ అడ్వైజర్‌ను కూడా సంప్రదించండి.

# ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే అధిక రాబడినిచ్చే 4 సురక్షితమైన పెట్టుబడి ఆప్షన్లు!



ఈ నాలుగు పెట్టుబడి మార్గాలు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. ఇవి తక్కువ నష్టభయంతో పాటు అధిక రాబడిని పొందడానికి సహాయపడతాయి. మీ ఆర్థిక లక్ష్యాలు, నష్టభయం తట్టుకునే సామర్థ్యాన్ని బట్టి ఈ ఎంపికలను పరిశీలించడం శ్రేయస్కరమని చెబుతున్నారు ఆర్థిక నిపుణులు.. చాలామంది సేవింగ్స్ దగ్గరికి వచ్చేసరికి ఫిక్స్‌డ్ డిపాజిట్లు సురక్షితమైన పెట్టుబడిగా పరిగణిస్తారు. సేవింగ్స్ అకౌంట్ల కన్నా ఎక్కువ వడ్డీ రావడంతో చాలామంది ఎఫ్‌డీ పై ఆసక్తి చూపుతున్నారు. అయితే మార్కెట్లో అంతకన్నా మంచి రాబడులను అందించే ఇతర ఎన్నో ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఎఫ్‌డీలకు వీటికి ఎలాంటి వ్యత్యాసం ఉంది? తక్కువ రిస్కుతో ఎక్కువ రాబడిని అందించే నాలుగు పెట్టుబడి మార్గాల గురించి ఇప్పుడు చూద్దాం. మ్యూచువల్ ఫండ్ డబ్బును వివిధ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెట్టినట్లే, ఇండెక్స్ ఫండ్ డబ్బులను కూడా షేర్లలో పెట్టుబడిగా పెట్టొచ్చు. అయితే, ఇక్కడ ఫండ్ మేనేజర్ ఉండరు. అంటే ఈ ఫండ్ల ద్వారా పెట్టే పెట్టుబడులు ఆటోమేటెడ్ ఇన్వెస్ట్‌మెంట్ల రూపంలో ఉంటాయి. మ్యూచువల్ ఫండ్స్‌లో డబ్బులు పెట్టేటప్పుడు ఫండ్ మేనేజర్ పర్యవేక్షణలో ఈ పెట్టుబడులు ఉంటాయి. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల వాటా 2023 మార్చిలో 57 శాతం ఉండగా, ఇది తర్వాత కాలంలో 62 శాతానికి పెరిగింది. పొదుపు ఖాతాలతో పోలిస్తే అధిక వడ్డీ రేట్లను అందించడం వల్ల చాలామంది ఎఫ్‌డీల పట్ల ఆసక్తి చూపుతున్నారు. అయితే మార్కెట్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఎక్కువ రాబడులను అందించడం, అదే సమయంలో తక్కువ నష్టభయాన్ని కలిగి ఉండే అనేక ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఎఫ్‌డీలకు ఈ కొత్త మార్గాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను అర్థం చేసుకోవడం ద్వారా మెరుగైన పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవచ్చు.

### తక్కువ నష్టభయంతో ఎక్కువ రాబడిని అందించే నాలుగు ముఖ్యమైన పెట్టుబడి మార్గాలను ఇప్పుడు పరిశీలిద్దాం

**1. ఇండెక్స్ ఫండ్స్ (Index Funds):**

మ్యూచువల్ ఫండ్ల మాదిరిగానే ఇండెక్స్ ఫండ్స్ కూడా డబ్బును వివిధ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడతాయి. అయితే ఇక్కడ ఫండ్ మేనేజర్ పర్యవేక్షణ ఉండదు. ఈ ఫండ్ల ద్వారా జరిగే పెట్టుబడులు ఆటోమేటెడ్ పద్ధతిలో ఉంటాయి. మ్యూచువల్ ఫండ్స్ సాధారణంగా మార్కెట్ రేటు కంటే ఎక్కువ రాబడులను లక్ష్యంగా పెట్టుకుంటే, ఇండెక్స్ ఫండ్స్ స్థిరమైన, సురక్షితమైన రాబడులను అందించడం లక్ష్యంగా ఉంటాయి. ఇందులో కంపెనీల వెయిటేజీ ప్రకారం మీ డబ్బు పెట్టుబడిగా వెళ్తుంది. ఒక కంపెనీ వెయిటేజీలో తన స్థానం మారినప్పుడు మీ డబ్బును ఆ కంపెనీ నుండి తీసివేసి, దాని స్థానాన్ని రీప్లేస్ చేసిన కంపెనీలో పెట్టుబడి పెట్టవచ్చు. బ్యాంకింగ్, ఐటీ, బంగారం, రియల్ ఎస్టేట్ వంటి ప్రతి రంగానికి సంబంధించిన ఇండెక్స్ ఫండ్లు అందుబాటులో ఉన్నాయి.

**2. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ETFs -- Exchange Traded Funds):**

ఈటీఎఫ్‌లు ఇండెక్స్ ఫండ్స్ మాదిరిగానే ఉంటాయి. ఈ రెండు రకాల ఫండ్లు అనేక కంపెనీలు, రంగాలలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తాయి. అయితే ఈ రెండింటి మధ్య స్వల్ప తేడా ఉంటుంది. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మీరు ఎంపిక చేసుకున్న ఇండెక్స్‌కు చాలా దగ్గరగా ఉంటాయి. ఈ కారణంగా ఇండెక్స్ ఫండ్స్ కంటే ఈటీఎఫ్‌లు కొంత మెరుగైనవిగా పరిగణిస్తారు. ఇండెక్స్ ఫండ్స్ మాదిరిగా కాకుండా, ఈటీఎఫ్‌లకు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఆప్షన్ ఉండదు. ఈ ఫండ్ యూనిట్ మొత్తాన్ని ఇండెక్స్ కనీస ధర ఆధారంగా నిర్ణయిస్తారు.

**3. డిబెంచర్ మ్యూచువల్ ఫండ్స్ (Debenture Mutual Funds):**

డిబెంచర్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒక ఫండ్ మేనేజర్‌ను నియమిస్తారు. ఈ ఫండ్ మేనేజర్ మీ డబ్బుతో వివిధ బాండ్లను కొనుగోలు చేస్తారు. ఈ బాండ్లపై వచ్చే వడ్డీని మీకు పరిహారంగా ఇస్తారు. ఇది రుణం లాంటి లావాదేవీని పోలి ఉంటుంది. వివిధ రంగాల్లో బాండ్లు చెల్లించే వడ్డీ రేట్లలో వ్యత్యాసం ఉన్నందున, ఫండ్ మేనేజర్ పాత్ర ఇక్కడ చాలా కీలకం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌తో పోలిస్తే డిబెంచర్ మ్యూచువల్ ఫండ్స్ తక్కువ రాబడులను అందిస్తాయి. కానీ వాటికి సంబంధించిన నష్టభయం కూడా తక్కువగా ఉంటుంది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో నష్టభయం ఎక్కువగా ఉంటుంది. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే డిబెంచర్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చే రిటర్నులు సాధారణంగా ఎప్పుడూ ఎక్కువే.

**4. గిల్ట్ మ్యూచువల్ ఫండ్స్ (Gilt Mutual Funds):**

గిల్ట్ మ్యూచువల్ ఫండ్స్ అనేవి డెట్ మ్యూచువల్ ఫండ్లలో ఒక రకం. వీటి ప్రధాన ప్రత్యేకత ఏమిటంటే ఇవి ప్రభుత్వ బాండ్లలో మాత్రమే పెట్టుబడి పెడతాయి. కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం ఈ బాండ్లపై క్రమం తప్పకుండా వడ్డీని చెల్లిస్తుంది. ఈ ఫండ్లలో నష్టభయం చాలా తక్కువగా ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వ హామీ ఉంటుంది. సెబీ నిబంధనల ప్రకారం, గిల్ట్ ఫండ్స్ తమ పోర్ట్‌ఫోలియోలో కనీసం 80 శాతం ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టాలి. ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే గిల్ట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చే రాబడులు సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో భద్రత విషయంలో ఎఫ్‌డీలకు సమానమైన లేదా మెరుగైన స్థానాన్ని కలిగి ఉంటాయి. ఈ నాలుగు పెట్టుబడి మార్గాలు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. ఇవి తక్కువ నష్టభయంతో పాటు అధిక రాబడిని పొందడానికి సహాయపడతాయి. మీ ఆర్థిక లక్ష్యాలు, నష్టభయం తట్టుకునే సామర్థ్యాన్ని బట్టి ఈ ఎంపికలను పరిశీలించడం శ్రేయస్కరమని చెబుతున్నారు ఆర్థిక నిపుణులు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com